మది నిండా.. మువ్వన్నెల జెండా

● ఘనంగా గణతంత్ర వేడుకలు

మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. రాజ్యాంగ స్ఫూర్తిని మది నిండా నింపుకొని అధికారులు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. నర్సీపట్నం, చోడవరం, మాడుగుల నియోజకవర్గాల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయాలు, విద్యా సంస్థలు, బ్యాంకులు, స్వచ్ఛంద సంస్థల్లో ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.



జాతీయ పతాకానికి సెల్యూట్ చేస్తున్న ఆర్డీవో వి.వి.రమణ

నర్సీపట్నం: రెవెన్యూ డివిజన్ కేంద్రమైన నర్సీపట్నంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో వి.వి.రమణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. విద్యార్థులు దేశ భక్తి గేయాలను ఆలపించారు. ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ వేడుకల్లో తహసీల్దార్ రామారావు, ఉపాధ్యాయులు ఐ.శ్రీనివాసరావు



మున్సిపల్ సిబ్బందికి ప్రశంసాపత్రం అందజేస్తున్న చైర్‌పర్సన్ సుబ్బలక్ష్మి, కమిషనర్ సురేంద్ర

పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ జె.సురేంద్ర పతాకావిష్కరణ చేశారు. చైర్‌పర్సన్ సుబ్బలక్ష్మి చేతుల మీదగా ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ వేడుకల్లో వైస్ చైర్మన్ తమరాన అప్పలనాయుడు, కౌన్సిలర్లు సిహెచ్.పద్మావతి, సౌజన్య పాల్గొన్నారు. డివిజనల్ అటవీ శాఖ కార్యాలయంలో డీఎఫ్‌వో ఎం.శామ్యూల్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఉత్తమ సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ వేడుకల్లో రేంజర్ లక్ష్మీనర్సు, అటవీ సిబ్బంది పాల్గొన్నారు. కోర్టు ప్రాంగణంలో సీనియర్ సివిల్ జడ్జి పఠాన్ బషీర్ ఖాన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ సునీల్‌కుమార్



ప్రతిభ చూపిన సిబ్బందికి ప్రశంసాపత్రం అందజేస్తున్న డీఎఫ్‌వో శామ్యూల్

జాతీయ జెండాను ఆవిష్కరించారు. టౌన్ పోలీసు స్టేషన్‌లో సీఐ జి.గోవిందరావు జెండాను ఆవిష్కరించారు. లయన్స్ క్లబ్ నవ్య ప్రతినిధులు చింతకాయల సన్యాసిపాత్రుడు తదితరులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కె.ఉషాశ్రీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపీపీ సుర్ల రాజేశ్వరి, జెడ్పీటీసీ సుకల రమణ పాల్గొన్నారు. శ్రీచైతన్య స్కూల్‌లో విద్యార్థులు ప్రదర్శించిన పిరమిడ్‌లు ఆకట్టుకున్నాయి. రవీంద్రభారతి స్కూల్‌లో డాక్టర్ వందన ముఖ్య అతిథిగా జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

నాతవరం: మండల కార్యాలయాల వద్ద ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాను ఎగుర వేశారు. తహసీల్దార్ వేణుగోపాల్, ఎస్‌ఐ సిహెచ్.భీమరాజు, ఇన్‌చార్జి ఎంపీడీవో పోలుపర్తి పార్థసారథి జాతీయ జెండాను ఎగుర వేశారు. మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగుర వేసి స్వీట్లు పంచారు.

చోడవరం కోర్టుల ఆవరణలో..

చోడవరం: చోడవరం కోర్టుల ఆవరణలో 9వ మెట్రోపాలిటన్ జిల్లా జడ్జి కె.రత్నకుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి గౌరీశంకరరావు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి సూర్యకళ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాండ్రేగుల డేవిడ్, తదితరులు పాల్గొని గాంధీజీ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. బార్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. చోడవరం పోలీసు గ్రౌండ్‌లో సీఐ అప్పలరాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ నాగకార్తీక్, ఏఎస్‌ఐలు, పోలీసులు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రామారావు జెండా ఎగుర వేయగా.. రెవెన్యూ అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షురాలు గాడి కాసు జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీవో ఆంజనేయులు, ఈవోఆర్డీ మహేష్, వైస్ ఎంపీపీ బుద్ద గంగరాజు, బైన ఈశ్వరరావు పాల్గొన్నారు. ముద్దుర్తి హైస్కూల్‌లో స్కూల్ కమిటీ చైర్మన్ అప్పన్న జెండా ఎగురవేశారు. చోడవరం పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి నారాయణ రావు, వార్డు మెంబర్లు జెండా ఆవిష్కరణ చేశారు.



చోడవరం కోర్టుల సముదాయంలో జెండా వందనం చేస్తున్న న్యాయమూర్తి రత్నకుమార్

గాంధీగ్రామం పంచాయతీ వద్ద సర్పంచ్ గాడి అప్పారావు జెండా ఎగురవేయగా, గంధవరంలో సర్పంచ్ పల్లా నర్సింగరావు, లక్ష్మీపురంలో సర్పంచ్ శిరుచోళ్ల గణపతినాయుడు, సింహాద్రిపురంలో సర్పంచ్ శ్రీనువాసరాజు, బెన్నవోలులో సర్పంచ్ మూడెడ్ల శంకరరావు, ఖండిపల్లిలో సర్పంచ్ శానాపతి రాజశేఖర్, మైచర్లపాలెంలో సర్పంచ్ బూరే మాణిక్యం జెండా ఎగురవేయగా ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. చోడవరం బాలిక హైస్కూల్, జన్నవరం హైస్కూల్‌లో విద్యార్థులు విన్యాసాలు ప్రదర్శించి జాతీయ జెండాకు సెల్యూట్ చేసిన దృశ్యాలు అందర్నీ అబ్బురపరిచాయి. హెచ్ఎం ఐ.వి.వెంకటరామిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న క్లబ్ ప్రతినిధుడు సన్యాసిపాత్రుడు తదితరులు

ఈ కార్యక్రమంలో ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి, జెడ్పీటీసీ సభ్యురాలు కాపారపు అప్పలనర్స, ఎ

మాడుగుల: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కోంకి అప్పారావు జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమములో ఎంపీపీ తాళ్లపు రెడ్డి వెంకటరాజారామ్, మండల స్థాయి అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

● స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ సి.వి.ఎస్.ఎస్.శాస్త్రి జాతీయ పతాకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలో తహసీల్దారు కె.రమాదేవి, పోలీసు స్టేషన్ వద్ద ఎస్‌ఐ జి.నారాయణరావు పతాకావిష్కరణ చేశారు.

బుచ్చెయ్యపేట: మండల రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దారు లక్ష్మి, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో విజయలక్ష్మి, పోలీసు స్టేషన్ వద్ద ఎస్‌ఐ శ్రీనివాసరావు పతాకవిష్కరణ చేశారు.

మాడుగుల రూరల్: మండలంలో గ్రామ సచివాలయాలు, పాఠశాలల్లో మువ్వన్నెల జెండాను పంచాయతీ కార్యదర్శులు, పాఠశాల హెచ్ఎంలు ఆవిష్కరించారు. కె.జె.పురం సచివాలయం వద్ద పంచాయతీ ఇన్‌చార్జి కార్యదర్శి ప్రవీణ్ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జామి రమణబాబు, ఎంపీటీసీ సభ్యులు భీశెట్టి శ్రీనివాసరావు, చిన్నం లోవతల్లి, తదితరులు పాల్గొన్నారు. కె.జె.పురం జెడ్పీ హైస్కూల్‌లో హెచ్ఎం వి.దాసు పతాక ఆవిష్కరణ చేశారు. మాడుగుల విద్యుత్ ఉప కేంద్రంలో విద్యుత్ లైన్ ఇన్‌స్పెక్టర్ అప్పాజీబాబు పతాక ఆవిష్కరణ చేశారు. మండలంలో వంటర్లపాలెం, ముకుందపురం, వి.వి.అగ్రహారం, పోతనపూడి, జి.అగ్రహారం, వీరనారాయణం, చింతలూరు, గాదిరాయి, ఎం.కోటపాడు, ఎం.కె.వల్లాపురం, తాటిపర్తి, శంకరం, ఎం.కోడూరు, సాగరం, తదితర సచివాలయాల్లో గణతంత్ర వేడుకలు నిర్వహించారు.

కె.కోటపాడు : స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద సూపరింటెండెంట్ ఎస్.అప్పలరాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్‌తో కలిసి ఆయన బహుమతులు అందజేశారు. ఎంఈవోలు సత్యనారాయణ, డీవీడీ ప్రసాద్ పాల్గొన్నారు. వారాడ, చౌడువాడ గ్రామ సచివాలయాల వద్ద పంచాయతీ కార్యదర్శులు బి.సరోజిని, సురేష్‌బాబు జెండా ఆవిష్కరణ చేశారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు గొంప్రుపోటు సౌజన్య, ఉప సర్పంచ్ చిరికి గోవింద పాల్గొన్నారు. మల్లంపాలెం ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ కె.శాంతి జెండా ఎగుర వేశారు. పీఎంసీ కమిటీ చైర్మన్ జాగరపు కన్నంనాయుడు, తదితరులు పాల్గొన్నారు.



జెండాకు వందనం చేస్తున్న సీనియర్ సివిల్ జడ్జి పఠాన్ బషీర్ ఖాన్



తెనుగుపూడి గురుకులంలో క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ రఘు

గొలుగొండ: మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, గొలుగొండ ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ కార్యాలయం వద్ద సీఐ రామకృష్ణ, గొలుగొండ, కృష్ణదేవిపేట పోలీస్ స్టేషన్లలో ఎస్‌ఐ రామారావు, తారకేశ్వరరావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మేరీ రోజీ జాతీయ జెండాను ఎగుర వేశారు.

మాకవరపాలెం: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సీతామహాలక్ష్మి, తహసీల్దార్ కార్యాలయంలో డీటీ సోమశేఖర్, పోలీసు స్టేషన్‌లో ఎస్‌ఐ దామోదర్‌నాయుడు, పీహెచ్‌సీలో డాక్టర్ శ్రీవిద్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఇమ్మానుయేల్ సంస్థ, అవంతి కళాశాలలో వేడుకలను నిర్వహించారు.

దేవరాపల్లి: దేవరాపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఎం.వి.సువర్ణరాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానిక ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి, జెడ్పీటీసీ కర్రి సత్యం, ఏవో డి.వి.లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పి.లక్ష్మీదేవి, పీహెచ్‌సీలో వైద్యాధికార్లు పూజ్యమేఘన, డి.వనజ జాతీయ జెండాను ఆవిష్కరించారు. దేవరాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంఈవో-1 బి.పడాల్‌దాస్, ఎ.కొత్తపల్లి హైస్కూల్ హెచ్ఎం వై.స్వర్ణలత జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానిక ఎన్‌సీసీ విద్యార్థులు పెరేడ్ నిర్వహించారు. తెనుగుపూడిలోని బీఆర్ అంబేడ్కర్ గురుకుల విద్యాలయంలో ప్రిన్సిపాల్ పి.రఘు, బేతపూడి కేజీబీవీలో ప్రిన్సిపాల్ భువన మాధురి జాతీయ జెండాను ఎగుర వేశారు

రోలుగుంట: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. మండల రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఎస్.నాగమ్మ, మండల అభివృద్ధి కార్యాలయం వద్ద ఎంపీడీవో వి.ఎస్.నాగేశ్వరరావు, ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు, జె.నాయుడుపాలెం హైస్కూల్లో హెచ్ఎం దాడిశెట్టి రమేష్ కుమార్, సర్పంచ్ బగుడు వెంకటరమణ, ఎంపీటీసీ బోడాపాత్రుని జగది, ఎస్ఎంసీ చైర్మన్ వజ్రపు బాలరాజు, ఉప సర్పంచ్ కాలింగ జోగినాయుడు జాతీయ జెండాను ఎగురవేశారు.

చోడవరం రూరల్: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ పి.కిరణ్‌కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. లక్ష్మీపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు జగన్నాథరావు ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు జరిపారు. విద్యార్థులకు పరీక్షా సామగ్రిని అందజేశారు. గవరవరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం జి.జె.సుందర్‌సింగ్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ప్రేమ సమాజంలో సాకేత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో సమాజం అధ్యక్షుడు పూసర్ల రామారావు, ప్రకాశరావు, మోహన్, కొండలరావు, ప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మీపురంలో విద్యార్థులకు పరీక్షల సామగ్రి పంపిణీ



జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న దేవరాపల్లి ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి



రెవెన్యూ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ పి.లక్ష్మీదేవి



జె.నాయుడుపాలెం ఉన్నత పాఠశాలలో జాతీయ జెండా ఎగురవేస్తున్న హెచ్ఎం డి.రమేష్‌కుమార్



రోలుగుంట ఎంపీడీవో కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణలో పాల్గొన్న ఎంపీడీవో నాగేశ్వరరావు



మాడుగుల కార్యాలయంలో గణతంత్ర వేడుకల్లో ఎంపీపీ రాజారామ్, ఎంపీడీవో అప్పారావు



మాకవరపాలెంలో జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎంపీడీవో సీతామహాలక్ష్మి



కె.కోటపాడులో విద్యార్థికి బహుమతి అందిస్తున్న సూపరింటెండెంట్ అప్పలరాజు, జగన్‌మోహన్



మల్లంపాలెం పాఠశాలలో జెండా ఆవిష్కరణ అనంతరం విద్యార్థులతో హెచ్ఎం శాంతి



నాతవరంలో జెండా ఎగుర వేస్తున్న ఎస్‌ఐ భీమరాజు



నాతవరం జెండా ఎగుర వేస్తున్న ఎంపీడీవో పోలుపర్తి పార్థసారథి



మాడుగుల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విజేతలైన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందిస్తున్న ప్రిన్సిపాల్ శాస్త్రి, తదితరులు



మాడుగుల విద్యుత్ ఉప కేంద్రంలో జెండా ఎగుర వేస్తున్న లైన్ ఇన్‌స్పెక్టర్ అప్పాజీబాబు



బుచ్చెయ్యపేటలో పతాకావిష్కరణ చేస్తున్న తహసీల్దారు లక్ష్మి

క్లుప్తంగా

ఎన్టీఆర్ భరోసా ఆరోగ్య పింఛన్ల తనిఖీ నేడు

మాడుగుల రూరల్: ఎన్టీఆర్ భరోసా ఆరోగ్య పింఛన్ల క్షేత్ర స్థాయి తనిఖీ సోమవారం గ్రామాల్లో జరుగుతుందని స్థానిక ఎంపీడీవో కోంకి అప్పారావు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలో 58 మంది పింఛన్ దారుల ఇళ్లకు వెళ్లి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేస్తారని, ఇందు కోసం మండలంలో ఐదు బృందాలు ఏర్పాటు చేశామన్నారు. మూడు రూట్లను ఏర్పాటు చేసి, ఒక్కో రూట్‌కు ఒక్కో అధికారిని నియమించామన్నారు. కేజీహెచ్ నుంచి ప్రత్యేక వైద్య నిపుణులు ఈ తనిఖీలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఇప్పటికే పింఛను దారులకు నోటీసులు సచివాలయ సిబ్బంది ద్వారా అందజేశామన్నారు.

సమాజ సేవతోనే జీవితానికి సార్థకత



మాట్లాడుతున్న సబ్ రిజిస్ట్రార్ గీతాలక్ష్మి

చోడవరం రూరల్: సంపాదనకు ప్రాధాన్యత ఇవ్వకుండా సమాజ సేవకు మనసు పెడితేనే అసలైన జీవిత పరమార్థమని స్థానిక సబ్ రిజిస్ట్రార్, సీడీవీఎం కమ్యూనిటీ సభ్యురాలు గీతాలక్ష్మి అన్నారు. స్వయంభూ విఘ్నేశ్వరాలయం వద్ద సీడీవీఎం కమ్యూనిటీ ఆధ్వర్యంలో కమ్యూనిటీ ఫ్రిడ్జ్ ఏర్పాటు చేసి 100 రోజులు పూర్తయిన సందర్భంగా ఆదివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ రిజిస్ట్రార్ మాట్లాడుతూ భూమిపై నివసించే జీవరాశుల్లో మానవ జీవితం ప్రముఖమైనదని, దానిని ఇతరులకు సహాయపడడం ద్వారా, సముచిత దాన ధర్మాల ద్వార సార్థకత చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ అడ్మిన్ కొప్పాక రాజేష్, దేవస్థానం ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతిరావు, ఉప్పల రజని పాల్గొన్నారు.

అంబేడ్కర్ చిత్రపటాల పంపిణీ



పెదనందిపల్లిలో అంబేడ్కర్ చిత్ర పటాలు పంపిణీ చేస్తున్న యూత్ సభ్యులు

దేవరాపల్లి: గణతంత్ర వేడుకలు సందర్భంగా అంబేడ్కర్ చిత్ర పటానికి పెదనందిపల్లి అంబేడ్కర్ యూత్ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంబేడ్కర్ కాలనీలోని ప్రతి ఇంటికి అంబేడ్కర్ చిత్ర పటాలను యూత్ సభ్యులు పంపిణీ చేశారు. భారత రాజ్యాంగం ద్వారానే ప్రతి పౌరునికి హక్కులు, రక్షణ లభించాయని జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ సభ్యుడు కాటపల్లి అప్పారావు, ఎయిమ్ విశాఖ జిల్లా అధ్యక్షుడు నేతల భోగేష్ అన్నారు.

గాంధీజీ విగ్రహావిష్కరణ



గాంధీజీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు మధు, సభ్యులు

రోలుగుంట: బీబీ పట్నం జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో అనకాపల్లి జిల్లా ఆర్య వైశ్య సంఘం నిధులతో గాంధీజీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. రిపబ్లిక్ డే సందర్భంగా ఈ విగ్రహాన్ని సంఘం మండల కార్యదర్శి ఆకుల కిశోర్ గుప్త ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు మధు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కోశాధికారి ని.సంతోషి, ఉపాధ్యక్షుడు శ్రీనాథ్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

తామరం పీఏసీఎస్‌లో చోరీ



వేలిముద్రలు సేకరిస్తున్న పోలీసులు

మాకవరపాలెం: తామరం పీఏసీఎస్‌లో చోరీ జరిగింది. శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తి ప్రధాన తలుపును పెకిలించి దొంగతనానికి పాల్పడ్డాడు. ఆదివారం ఉదయం సిబ్బంది ఈ విషయాన్ని గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్‌ఐ దామోదర్ నాయుడు క్లూస్ టీమ్‌తో పీఏసీఎస్‌కు చేరుకుని విచారణ చేపట్టారు. వేలిముద్రలు సేకరించారు. ఈ చోరీలో సుమారు రూ.15 వేలు నగదు దొంగిలించినట్లు పీఏసీఎస్ సిబ్బంది తెలిపారు. చోరీ జరిగిన తీరు సీసీ టీవీలో రికార్డు అయింది. చోరీకి పాల్పడిన వ్యక్తి ముఖానికి మాస్క్ ధరించి చోరీ చేసినట్లు సీసీ పుటేజీల ఆధారంగా గుర్తించారు.

అన్ని మతాలకు భగవంతుడు ఒక్కడే



మాట్లాడుతున్న జ్ఞాన ప్రచారక్ భవాని మహాత్మ

కె.కోటపాడు : సృష్టిలో విభిన్న మతాల వారు తమ ఇష్ట దైవాలను భక్తితో కొలిచినా వివిధ రూపాల్లో ఉన్న భగవంతుడు ఒక్కడేనని విశాఖపట్నంకు చెందిన నిరంకారి మిషన్ జ్ఞాన ప్రచారక్ భవాని మహాత్మ అన్నారు. మండలంలో పాచిలవానిపాలెంలో ఆదివారం నిరంకారిబాబా ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సద్గురు సవేంద్ర హరదేవ్ మహరాజ్‌జీ భక్తులకు ప్రభోదించిన బోధనలను సత్సంగ రూపంలో భవాని మహాత్మ వివరించారు. మానవజన్మ సార్థకతకు ప్రతి ఒక్కరూ హరదేవ్‌జీ సూచించిన మార్గాలను పాటించడం ముఖ్యమన్నారు. భగవంతుడికి కులం లేనప్పుడు మానవులకు కులాలు ఎక్కడవన్నారు. పరోపకారం ద్వారా మానవ జీవితాన్ని సార్థకత చేసుకోవాలని ఆమె సూచించారు. మధ్యాహ్నం భారీ అన్నసమారాధన నిర్వహించారు. విశాఖపట్నం జ్ఞాన ప్రచారక్ పి.వి.రావు, కిల్లి ఈశ్వరరావు, వైస్ ఎంపీపీ రొంగలి సూర్యనారాయణ, దొండా సత్యనారాయణ, నాగరాజు, చిదంబరరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంచాల పంపిణీ

చీడికాడ: గణతంత్ర వేడుకలు సందర్భంగా అర్జునగిరి ఎంపీపీ పాఠశాల విద్యార్థులకు ఆదివారం గ్రామానికి చెందిన తూరిబెల్లి శ్రీను రూ.10 వేలు విలువ చేసే కంచాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి.రమాదేవి, పాఠశాల కమిటీ చైర్మన్ వేపాడ రాము, ఎంపీటీసీ పెంటకోట అమ్మతల్లినాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనును పెద్దలు అభినందించారు.

వృద్ధులు, విద్యార్థులకు వితరణ

నాతవరం: మండలంలో శృంగవరం జీడిపిక్కల ఫ్యాక్టరీ మేనేజర్ వెలగా వెంకట కృష్ణారావు జన్మదిన సందర్భంగా ఆదివారం నాతవరంలోని కల్యాణ మండపంలో పలు సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. సుమారుగా 300 మంది వృద్ధులకు దుస్తులు, 300 మంది విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు చింతకాయల విజయ్, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రాజాన సూర్యచంద్ర, నర్సీపట్నం మున్సిపాలిటీ కౌన్సిలర్ చింతకాయల రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు గుర్తింపు



కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ పురస్కారం అందుకుంటున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ చంద్రశేఖర్



కలెక్టర్ నుంచి అవార్డు అందుకుంటున్న చింతలపూడి వెల్ఫేర్ అసిస్టెంట్ రాజేశ్వరరావు

దేవరాపల్లి: గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని నలుగురు అధికారులు ఉత్తమ పురస్కారాలను ఆదివారం కలెక్టర్ విజయ కృష్ణన్ చేతుల మీదుగా అందుకున్నారు. దేవరాపల్లి ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కె.చంద్రశేఖర్, ఎం.అలమండ పశువైద్యాధికారి కె.మంజుషారాణి, మామిడిపల్లి పంచాయతీ సెక్రటరీ రేబాక శివ, చింతలపూడి సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ పి.రాజేశ్వరరావు ప్రశంసా పత్రాలు స్వీకరించారు. విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేసినందుకు కలెక్టర్, ఇతర జిల్లా అధికారులు అభినందించారు.

నాతవరం: మండలం హౌసింగ్ జేఈ జోగారావుకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం కలెక్టరు విజయకృష్ణన్ ఉత్తమ అవార్డు ప్రదానం చేశారు. జోగారావును మండల నాయకులు, అధికారులు అభినందించారు.

మాడుగుల రూరల్: స్థానిక మండల హౌసింగ్ ఏఈ జి.తలుపునాయుడు ఉత్తమ అధికారిగా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.

కె.కోటపాడు : కె.కోటపాడు సీఐ పి.పైడపునాయుడు, కె.కోటపాడు పోలీస్‌స్టేషన్ కానిస్టేబుల్ ఎం.వంశీకృష్ణ జిల్లా ఉత్తమ ఉద్యోగ పురస్కారానికి ఎంపికయ్యారు. ఆదివారం అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ విజయ కృష్ణన్, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.



అవార్డు అందుకుంటున్న కె.కోటపాడు సీఐ పైడపునాయుడు



కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న కె.కోటపాడు కానిస్టేబుల్ వంశీకృష్ణ



కలెక్టరు చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న నాతవరం మండల హౌసింగ్ జేఈ జోగారావు



కలెక్టర్ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న మాడుగుల హౌసింగ్ ఏఈ తలుపులునాయుడు